ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 24-11-2025 | పేజీలు: 10

## గర్జించిన ఆదివాసి గిరిజనులు

- ఉట్నూరులో ఆదివాసి గిరిజ నుల ధర్మ పోరాటం
- భారీగా తరలి వచ్చిన ఆదివా సి గిరిజనులు
- లంబాడీలను ఎస్టి జాబితా నుంచి తొలగించే వరకు పోరా టం
- హాజరైన ఆదివాసి గిరిజన ఎ మ్మెల్యేలు, వివిధ సంఘాల నా యకులు
- ఐజి మహేష్ భగవత్ ఆధ్వ ర్యంలో భారీ పోలీసుల బందో బస్తు
- అడుగడుగునా మోహరించిన పోలీసు బలగాలు
- ఉట్నూర్ వైపు రాకపోకలు నిలిపివేత ఇంద్రవెల్లి, ఉట్నూరు లో బంద్
- సభ ప్రశాంతతో ఊపిరి పీల్చు కున్న పోలీసులు, నాయకులు

### మంచిర్యాల జిల్లా నూతన డిసిసి ఎంపికలో

# పై చేయి ఎవరిది

- చెన్నూర్ నియోజక వర్గానికి దక్కిన డిసిసి పదవి
- మంచిర్యాల నియోజకవర్గం లో డీలా పడ్డ ఆశావాహులు



**మంచిర్యాల, 23,నవంబర్ ( ప్రజా జ్యోతి):** ఎట్టకేలకు తెలంగాణా లో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి జిల్లా డిసిసి లను నియమించి జాబితాను విడుదల చేసి పార్టీ నాయకుల్లో , కార్యకర్తాల్లో జోష్ ను నింపిందని చెప్పవచ్చు . స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో పార్టీ తరపున జిల్లా సారథుల నియామకం కోసం ఆశావాహులు అలగే పార్టీ క్యాడర్ కూడా ఎదురు చూసారు. మొత్తానికి డిసిసి పదవుల అంశానికి పులిస్టాప్ పడింది .అందులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ కొమురం భీమ్ , మంచిర్యాల జిల్లాలకు నూతన డిసిసి అధ్యక్షులను నియమించి తన భాధ్యతను నెరవేర్చుకున్నది .ఎవరు ఊహించని విధంగా అధ్యక్షుల పేర్ల తో జాబితా విదుల కావడం తో ఆశావాహులు అలాగే తమ అనునాయకులకు పైరవీలు చేసిన ప్రజాప్రతి నిధులు అవ్వాక్కు అయ్యారన్నది నూటికి నూరు పాళ్ళు నిజమని చెప్పాలి. ఒక సారి మంచిర్యాల నియోజకవర్గాన్ని పరిశీలిస్తే ..మంచిర్యాల జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా పిన్నింటి రఘునాథ్ రెడ్డిని నియమిస్తూ ఎఐసిసి జాబితాను విడుదల

4లో


## కలెక్టరేట్ లో పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 23 ,( ప్రజాజ్యోతి ):** ఆదివారం కలెక్టర్ సమావేశమందిరంలో పుట్టపర్తి సత్యసాయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో రత్నకల్యాణి, సేవా సమితి సభ్యులు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి తమ భక్తిని చాటారు. పలువురు మాట్లాడుతూ, సత్యసాయి సమాజానికి ఎన్నో విలువైన సేవలు చేశారని కొనియాడారు. పేదలకు విద్య, వైద్యం, త్రాగునీరు, వంటి సేవలను అందించారని వివరించారు. సేవ, ప్రేమ, కరుణ వంటి అంశాలతో సమ సమాజ స్థాపన కొరకు పుట్టపర్తి సత్యసాయి పాటుపడ్డారని వివరించారు. ఈ జయంతి వేడుకలలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు భీమ్ సేన్, కన్వీనర్ హరి చరణ్, సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి


**పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి**

**జైనుర్ పోలీస్ స్టేషన్ ను అక్కస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్**




**సిర్పూర్ (టి) నవంబర్ 23, ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ అకస్మిక తనిఖీ లోభాగంగా జైనూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాల ను పరిశీలించారు.ఐపీఎస్ నితి కా పంత్. ఏఎస్పి చిత్తారంజన్ , జైనూర్ సీఐ రమేష్, లతో కలిసి ఎస్‌హెచ్‌ఓ రవికుమార్, స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు.శాంతి భద్రత ల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తం గా ఉండాలని,గ్రామాల్లో చట్టవ్యతి రేక చర్యలు,అసాంఘిక కార్యకలా పాలు,అక్రమ రవాణా,మాదక ద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహ రించాలని అన్నారు.మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో రాత్రి పూట పర్యవేక్షణ,పికెటింగ్, ప్యాట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదే శించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్జించిన ఆదివాసి గిరిజనులు




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 23, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లో చట్ట బద్ధత లేని లంబాడాల ను ఎస్టీ జాబితా నుంచి తొల గించాలనే డిమాండ్ తో ఆది వాసుల ఆధ్వర్యంలో ధర్మ యు ద్ధం పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఆదివాసీ బచా వో లంబాడా హటావో అనే ప్ర ధాన నినాదంతో ఎస్ టి జాబి తా నుండి లంబాడాలను తొలి గించాలానే ఏకైక డిమాండ్ తో ఆదివారం ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మ యు ద్ధం పేరిట భారీ బహిరంగ సభ కు అన్ని సంఘాల ఆదివాసీ లు భారీ సంఖ్యలో పాల్గొన్నా రు.1976 సంవత్సరం తర్వాత ఎస్టీ జాబితాలో చేర్చబడ్డ లం బాడీలు, అసలైన ఆదివాసీల ఫలాలను అనుభవిస్తున్నార ని, ప్రజా పోరాటాల ద్వారానే ఆదివాసీల సమస్యలు పరి ష్కారం అవుతాయని, చట్ట బ ద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాల నె డిమాండ్ తో ఉట్నూర్ మం డల కేంద్రంలోని ఎంపీడీవో మై దానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు వేలాది గా ఆదివాసి గిరిజనులు తరలి వ చ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి భా రీ ఎత్తున ఆదివాసి గిరిజనులు తరలివచ్చారు అంతేకాకుండా ఆదిలాబాద్ జిల్లా పరిసర ప్రాం తాల్లో ఉన్న మహారాష్ట్ర నుంచి కూడా పెద్ద ఎత్తున ఆదివాసి గి రిజనులు తరలి వచ్చారు. దీం తో పాటుగా ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి కూడా ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. దొంగ దారిలో వచ్చిన వారిని ఎస్ టి జాబితా నుంచి తీసే వరకు వదిలే ప్రసక్తే లేదని వక్త లు సభలో పేర్కొ న్నారు. 9 తెగల ఆదివాసీ సం ఘాల సమన్వయ కమిటీ ఆ ధ్వర్యంలో నిర్వహించిన ధర్మ యుద్ధం సభకు ఉమ్మడి జిల్లా నుండే కాక పక్క రాష్ట్రాల నుం చి ఆదివాసులు భారిగా తరలి వచ్చారు.1950 వ సంవత్స రంలో లంబాడీలను ఎస్టీ జాబి తాలో చేర్చ లేదన్నారు. 1976 సంవత్సరంలో గెజిట్ లో చేర్చ బడ్డారని పేర్కొన్నారు. 1950 లో 9 తెగలే ఉండేవన్నారు. ఒక తెగను ఇంకో తెగలో చేర్చా లంటే కమీషన్ వెయ్యాలని, రాష్టపతి ఆమోదం పొందాల్సి ఉంటుందని, కానీ అప్పుడు అ లా జరగలేదు కాబట్టి అందు కే వారు దొడ్డి దారిన వచ్చారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఎంపికైన ఆదివాసి గిరిజన సంఘాల నేతలను ఏమాత్రం దూషించకూడదని వారితో శాంతియుతంగా ప్రశాంతంగా పనులు చేయించుకోవాలని జాతికి ద్రోహం అన్యాయం చేయాలని ఎవరికీ ఉండదని వారి పోరాటాల ఫలితంగానే ఆదివాసీల సమస్య ఒక కొలిక్కి వచ్చిందని పేర్కొన్నారు. ఆదివాసి గిరిజనుల సమస్యను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చి ఉంటే దానికి సమాధానం ఆదివాసీల తరపున పంపించే విధంగా ప్రయత్నాలు జరుపుతామని ముందుగా సుప్రీంకోర్టు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చిందా లేదా అనేది కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చి ఉంటే వాటికి రాష్ట్ర ప్రభుత్వ తరపున ఆదివాసి గిరిజనులకు న్యాయం జరిగే విధంగా సమాధానం పంపిం చేందుకు ముఖ్య మంత్రికి విన్న విస్తామని పేర్కొన్నారు. ఆసి ఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ ఆదివాసి గిరిజ ను లందరూ పార్టీలకు అతీతం గా పోరాడవలసిన అవసరం ఉందని, కొందరు ఆదివాసి నా యకులు చిత్త శుద్ధితో ఉద్య మం చేయక పోవడం వల్లనే సమస్యలు సాధించలేక పోతు న్నామన్నారు. జిసిసి చైర్మన్ కొట్నాక్ తిరుపతి మాట్లాడు తూ సుప్రీంకోర్టు నోటీసులు ఇ చ్చిన దృష్ట్యా ఆదివాసి గిరిజ నులకు అనుకూలంగా నివేదిక అందించేందుకు రాష్ట్ర ప్రభు త్వంపై ఒత్తిడి పెంచుతామని అన్నా రు. ఉద్యమాన్ని నడిపి స్తున్న నేతలు చిత్తశుద్ధితో పని చేయాలని వారివెంటే సమా జం ఉంటుందని అన్నారు. తు డుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వి జయ్ కుమార్, వర్కింగ్ ప్రెసి డెంట్ మైపత్ అరుణ్ కుమార్, గోడం గణేష్ లు మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరా టం చేస్తామని అన్నారు.పిసిసి ప్రధాన కార్యదర్శి ఆత్రం సుగు ణ, తుడుందెబ్బ వ్యవస్థాప కు డు ధుర్పుపోచయ్య, ఆదివాసి గిరిజనులలోని 9 తెగలసంఘా ల నాయకులు పాల్గొన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా పోలీ సులు భారీ గట్టి బందోబస్తు ఏ ర్పాటు చేశారు. ఐజి మహేష్ భగవత్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బలగాలను మోహ రించి బందోబస్తు నిర్వ హించా రు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తుగా గుడిహత్నూర్ నుండి ఉట్నూర్ వైపు వెళ్లే వా హనాలన్నింటినీ రద్దు చేశారు. రాకపోకలను పూర్తిగా నిలి పి వేశారు. ఆర్టీసీ బస్సులను కూ డా నిలిపివేశారు. సభ పూర్త య్యేవరకు అటువైపు ఎలాంటి వాహనాలు వెళ్లకుండా ఎక్కడి కక్కడ నిలిపి వేశారు. ఇంద్ర వె ల్లి, ఉట్నూర్ లలో బంద్ పా టించారు. ఆదిలాబాద్, నిర్మ ల్, ఆసిఫాబాద్, మంచిర్యాల ఎస్ పి లతో పాటు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ లు ఈ బం దోబస్తును పర్యవేక్షించారు. ఆ దివాసి గిరిజనుల ధర్మయుద్ధం సభ ప్రశాంతంగా జరగడంతో పోలీసులు, వివిధ పార్టీల నా యకులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## గూడ లో సంత సద్గురు బాజీరావు బాబా పుణ్యతిథి వేడుకలు

**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా బేలా మండలం గూడ గ్రామంలో ఆదివారం సద్గురు బాజీరావు బాబా పుణ్య తిథి శ్రద్ధాంజలి ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బాజీరావు బాబా ఫోటో ను పెట్టి పల్లకిలో ఊరేగింపు చేశారు. బాజీరావు బాబా చిత్ర పటానికి పూల మాల వేసి భక్తి శ్రద్దలతో పూజించారు. ఆయన చెప్పిన నీతి మార్గం లో నడుస్తామని, ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుకర్ మహారాజు, మాజీ సర్పంచ్ గవండే తాను బాయి - రాంచందర్, బేబీ తన్నా, మురళీధర్ టాక్రె, బాబారావు, అవినాష్, డైరవన్, సంతోష్, సచిన్, గవండే ఘన్ శ్యామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గానికి అభినందన

**సభకు హాజరైన ఎమ్మెల్యే**

**నిర్మల్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణంలో ఇటీవల ఎన్నికైన ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యుల అభినందన సభకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సంఘ సభ్యులు ఎమ్మెల్యేని బుధవార్ పేట్ చౌరస్తా నుండి నాయుడివాడ వరకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సంఘ సభ్యులు తెలిపిన సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సంఘ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఆమెద శ్రీధర్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, నాయకులు మేడిసెమ్మ రాజు, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, తాజామాజీ కౌన్సిలర్ సాదం అరవింద్, జుట్టు దినేష్, గిల్లి విజయ్ తో పాటు ఆర్యవశ్య సంఘ నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ 150 యూనిటీ యాత్ర

**బీజేవైఎం యూనిటీ యాత్రకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే**

**నిర్మల్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, 100 మంది బీజేవైఎం నాయకులు గుజరాత్‌లోని స్టాచ్యు ఆఫ్ యూనిటీ వరకు చేపడుతున్న సర్దార్ 150 యూనిటీ యాత్ర జాతీయ యాత్రను ఈ రోజు హైదరాబాద్ లో ప్రారంభమైన యాత్ర ఆదివారం సాయంత్రం నిర్మల్ చేరుకుంది. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ నిర్మల్ లో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేవైఎం నాయకులను అభినందించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ చరిత్రను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ,సీనియర్ నాయకులు మెడిసేమ్మ రాజు, ఆకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కరిపె విలాస్, యాతలం చిన్నారెడ్డి, నల్లా రవీందర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, కుమ్మరి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి,నాయకులు గిల్లి విజయ్, భరత్, సాత్విక్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సత్య సాయి బాబా బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 23, (ప్రజా జ్యోతి):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరి స్తేనే సమాజంలో శాంతి, సౌభ్రా తృత్వం నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కైలాస నగర్‌లో ఏర్పాటు చేసి న భగవాన్ శ్రీ సత్యసాయి బా బా శతాబ్ది జన్మదినోత్సవ మ హోత్సవాల్లో స్థానిక శాసన స భ్యులు పాయల శంకర్ తో కలి సి ఆయన పాల్గొన్నారు. ఈ కా ర్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకల కు శుభారంభం చేశారు. అనం తరం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయ పూ ర్వక శుభాకాంక్షలు తెలిపారు. అన్ని కులాలు, మతాలకు అతీతంగా ప్రేమ, సేవ, మానవ త్వం బాబా సందేశం అని, ఆ యన సేవా ధ్యేయాన్ని ప్రభు త్వం గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిం చేందుకు ఉత్తర్వులు జారీ చేసింది," అని పేర్కొన్నారు. అదే విధంగా సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమా లు అభినందనీయమని పేర్కొ న్నారు. జిల్లా యువతకు ప్ర యోజనకరంగా ఉండే సత్యసా యి ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు భూమి సమస్యను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం తరఫున తాను కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు.శాసన సభ్యుడు పా యల శంకర్ మాట్లాడుతూ, భ గవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు లక్షలాది మందిని మానవత్వ మార్గంలో నడిపిం చాయని, ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో ఆయన జన్మది నం ఘనంగా నిర్వహించడం విశేషం అని పేర్కొన్నారు. ఆది లాబాద్‌లో సత్యసాయి ఇన్స్టి ట్యూట్ ఏర్పాటు కోసం నా వం తు కృషి చేస్తాను అని చెప్పా రు. రిమ్స్‌లో ప్రతిరోజూ కొనసా గుతున్న అన్నదానం ఎంతో మందికి ఉపయుక్తంగా మారిం దని, ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు సమాజ మార్పుకు దో హ దపడుతున్నాయని తెలిపా రు.కార్యక్రమం ముగింపు సంద ర్భంగా ఆలయ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల శంకర్‌లను శాలువా లతో సన్మానించి బాబా చిత్రప టాన్ని అందజేశారు.ఈ శతాబ్ది వేడుకల్లో డివైఎస్ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనో హర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు, భ క్తులు పాల్గొన్నారు.

# సత్యసాయి లక్ష్యం ఆధ్యాత్మి కత మానవత్వం



**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 23, (ప్రజా జ్యోతి):** ఓవైపు ఆధ్యాత్మికత, మరో వైపు మానవత్వంతో సేవా కార్య క్రమాలు చేపట్టడమే శ్రీ సత్య సాయి బాబా లక్ష్యమని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ అన్నారు. సత్య సాయి 100వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లో సత్యసాయి సేవా సమితి చేపట్టిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా సత్యసాయి చిత్ర ప టానికి ప్రత్యేక పూజలు చేశా రు. ప్రపంచంలో 140 దేశాల్లో బాబా భక్తులు ఉన్నారంటే ఇది మామూలు విషయం కాదన్నా రు. బాబా చేసిన బోధనలు అ న్ని విషయాలు ఇమిడి ఉంటా యని పేర్కొన్నారు.సత్యసాయి సంస్థ చేపట్టే సేవా కార్యక్రమా లు అభినందనీయమని అన్నారు. పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం మత్తు లో మార్కెట్ సి ఈ ఓ హల్ చల్

**ఇద్దరు పిఏసిఎస్ సెక్రటరీ లు సస్పెండ్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 23, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ సిఈఓ మద్యం మత్తులో హల్ చల్ చేసిన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆదిలా బాద్ మార్కెట్ యార్డులో గత 23 న రాత్రి రైతులు పత్తి బం డ్ల లోడింగ్, అన్ లోడింగ్ చే స్తుండగా అక్కడికి వచ్చిన సి ఈ ఓ పందరి మద్యం మత్తులో రైతుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఓ రైతు పై దాడి చేసి హంగామా సృష్టించాడు. ఈ క్రమంలో రైతు సంద మహేష్ ఆపే ప్రయత్నం చేయగా ఈ మార్కెట్ అంతా నాదే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని కా లర్ పట్టుకుని దాడి చేసినట్లు బాధిత రైతు తెలిపారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పోలీసులు ఆ అధికారికి మ ద్యం పరీక్షలు చేయగా మద్యం సేవించి నట్లు నిర్ధారణ అయిం ది. దీనిపై రైతు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విష యం జిల్లా కలెక్టర్ రాజర్షి షా దృష్టి కి వెళ్లినట్లు తెలిసింది. దీంతో కలెక్టర్ ఈ ఘటన పై సీరియస్ అయి విచారణ కు ఆదేశించారు. సిసి పుటేజీల ను పరిశీలించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు సిసి టీవీ పుటేజీల ఆధారంగా గుడి హత్నూర్ పిఏసిఎస్ కార్యదర్శి పందరి, మన్నూర్ పిఏసిఎస్ సెక్రటరీ వెంకటి లను సస్పెండ్ చేసిన ట్లు అధికారులు తెలిపారు. వీర ఏడు రోజుల వేతనం కూడా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు.



# పంచముఖ హనుమాన్ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపాటెల్

**ఖానాపూర్ నవంబర్ 23( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని కొమురం బిమ్ చౌరస్తాలో పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం పాల్గొన్నారు ఈ సందర్భంగా వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి పంచముఖ హనుమాన్ ఆశీర్వచనాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఇందులో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం విగ్రహ దాత తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం లకు అందించారు నిర్వాహకులు సింగు ప్రవీణ్ తుమ్మలపల్లి లక్ష్మణ్ తోట హనుమంత తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి

**ఎట్టకేలకు రోడ్డు విస్తరణ పనులకు పునరుద్ధరణ**

**కోర్టును ఆశ్రయించిన వాళ్లతో చర్చలు సఫలం**

**ఖానాపూర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి ) :** గత రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్డు విస్తరణ పనులు ప్రజల సహకారంతోనే అభివృద్ధి సహకారం అవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కొంతమంది వ్యాపారులు కోర్టును ఆశ్రయించి స్టే పొందడంతో పనులకు ఆటంకం కలిగాయి. నిలిచిపోయిన పనులను పునరుద్ధరించడానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టును ఆశ్రయించిన వారితో పలుమార్లు సంప్రదించి రోడ్డు విస్తరణ పునరుద్ధరణకు సహకరించాలని కోరారు. కోర్టుకు వెళ్లినవాళ్ళు పట్టణ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు తెలపడంతో ఆదివారం ఖానాపూర్ పట్టణంలో ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను పున ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఖానాపూర్ పట్టణాన్ని సుందరీకరించి అభివృద్ధి చేస్తానని అన్నారు. రోడ్డు విస్తరణ పనులకు సహకరించిన వ్యాపారులకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి పనిలో ఇలాగే సహకరించాలనిఅన్నారు ఖానాపూర్ పట్టణాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖానాపూర్ తీసుకువచ్చి 100 కోట్ల నిధులు మంజూరు చేయించి పట్టణాన్ని పూర్తిగా అభివృద్ధి చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనికని దయానంద్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ పట్టణ మైనార్టీ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొకతలి సురేష్ పేలడ భీమన్న వ్యాపారాలు షేక్ నజీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు



## నేడు ఇన్చార్జి మంత్రి జూపల్లి ఆదిలాబాద్ కు రాక



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 23, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూ రిజం శాఖ, ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూప ల్లి కృష్ణారావు నేడు (సోమవా రం) ఆదిలాబాద్ జిల్లాలో పర్య టించనున్నారు. ఈ మేరకు అ ధికారులు ఏర్పాట్లు పూర్తి చేశా రు. అదిలాబాద్ బోథ్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలు అభి వృద్ధి, సంక్షేమం పనులకు ప్రా రంభోత్సవాలు, శంకుస్థాపన లు చేస్తారని, అనంతరం నిర్మ ల్ జిల్లాకు బయలుదేరి వెళ్తార ని అధికారులు వివరించారు. ఉదయం 11.30గంటలకు సొనాల మండల కేంద్రంలో స్థానిక శివాజీ చౌక్ లో సీసీ రో డు నిర్మాణం పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటా రని, అనంతరం ఉదయం 12. 30 గంటలకు బోథ్ మండల కేంద్రంలో స్థానిక పరిచయ గార్డె న్ లో నియోజకవర్గానికి చెంది న వివిధ మండలాల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ, ఇందిరా కానుక చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొం టారని తెలిపారు. వివిధ మం డలాల ప్రజా ప్రతినిధులు, అధి కారులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు అభిమాను లు అందరూ పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయా లని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## క్షేత్ర స్థాయి లోకి వెళ్ళి క్షుద్ర పూ జలపై అవగాహన




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 23, (ప్రజా జ్యోతి):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇచ్చోడ మండల కేంద్రంలో ఇ టీవల నిమ్మకాయలు, గుడ్లు, పసుపు, కుంకుమ, అడ్డ దిడ్డ మైన ముగ్గులు గీసి, దానిలో అవి వేసి కాలనీ వాసులను భ యభ్రాంతులకు గురి చేసె చేత బడి ఆనవాళ్ళతో ప్రజలు భ యాందోళనకు గురి అవుతుం టే జనవిజ్ఞాన వేదిక జిల్లా కమి టీగా వెళ్లి అక్కడ అవగాహన కల్పించి ప్రజలలో ఉన్న భ యాం దోళన తొలగించారు. మాయలు, మంత్రాలు లేవు ఉ న్నదంతా సైన్స్ మాత్రమే అని చెప్పి అలాంటి వాటికి భయ పడకుండా ధైర్యంగా ఉండాల ని చెప్పి ఇలాంటి సంఘటలు మనల్ని భయపెట్టడానికి కొం దరు కావాలని చేస్తారు తప్ప అలాంటి వాటికి ఎలాంటి శక్తు లు లేవని చెప్పిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతు ల రవీందర్ అన్నారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి పెంటపర్తి ఊశన్న ,జిల్లా నాయకులు యు గంగన్న, ఎస్ గంగయ్య, శ్యాంసుందర్ ,గ్రామ పెద్దలు అన్నేల లక్ష్మణ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**జైపూర్: నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో శనివారం పూజ కార్యక్రమాలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, ఆకుల రమక్క ఇంటి వద్ద నుంచి చాకంటి రాజేష్ ఇంటి వరకు 25 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మించనున్నారు. గ్రామంలోని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఈ పనులు ఉపయోగపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్, మాజీ ఎంపీపీ గోదారి లక్ష్మమేన్, మల్లన్న యాదవ్, అంజగౌడ్, రంజనీకాంత్, పాడుగౌడ్, రామగౌడ్, తిరుపతి, పాశం పోషన్న యాదవ్, పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి పాటుబడిన నారాయణ సారూ

**మంచిర్యాల ,23,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ఈమధ్య మృతి చెందిన రిటైర్డ్ లెక్చరర్ కె. నారాయణ సారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారని వక్తలు కొనియాడారు. ఆదివారం మంచిర్యాల బాలుర హైస్కూల్లో జరిగిన నారాయణ సార్ సంస్మరణ సభలో వక్తలు పాల్గొని మాట్లడారు . ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మంచిర్యాల బాలుర హైస్కూల్లో టీచరుగా, లక్సెట్టిపేట జూనియర్ కాలేజీ లెక్చరర్ గా ఎంతో మంది ఈ ప్రాంత వాసులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత నారాయణ సార్ కు దక్కుతుందన్నారు. ప్రగతిశీల భావాలు కలిగిన నారాయణ సారు తన శిష్యులలోనూ ప్రగతి శీల భావ జాల వ్యాప్తి కోసం కృషి చేశారని, ఆయన శిష్యులు ఎంతోమంది ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు, నాయకులుగా ఎదిగారని అన్నారు . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 40 యేళ్ల క్రితమే వినియోగదారుల ఉద్యమానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు ఆయన అని, పదవీ విరమణ అనంతరం హైకోర్టు లాయరుగా ప్రాక్టీసు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఆదుకున్నాడని, ఉపాధ్యాయుల హక్కుల గురించి సమాజం గుర్తించని



సమయాన ఆయన ఉపాధ్యాయ సంఘాలకు అంకురార్పణ చేసి ఎన్నో సంఘాల వ్యవస్థాపకుడిగా నిలిచారని, నారాయణ సారు యాదిలో రాబోయే రోజులలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు జడ్జి కనికరపు రాజన్న, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగురాజేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.వి ప్రతాప్, ఐఎఫ్టియు జాతీయ నాయకులు టి. శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారులు రెడ్డిమల్ల ప్రకాశం, కనుకుంట్ల మల్లయ్య, కామిల్ల జయరావు, బాబన్న, నీరటి రాజన్న, అందె మంగ, శంకరయ్య, బ్రహ్మానందం కైలాసం, దెబ్బటి వెంకటేశ్వర్లు, నారాయణ సార్ కుటుంబ సభ్యులు శ్రీకాంత్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పై "చేయి " ఎవరిది ...????

ేసింది .మంచిర్యాల జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా ఎంపికైన పిన్నింటి రఘునాథరెడ్డి రామకృష్ణ పూర్ కు చెందిన వారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ గా కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే రామకృష్ణ పూర్ ఏరియా చెన్నూర్ నియోజక వర్గం లో ఉన్నది . ఈ నియోజక వర్గం కు మంత్రిగా , ఎమ్మెల్యే గా గడ్డం వివేక్ వెంకటస్వామి ఉన్నారు .పిన్నింటి రఘునాథరెడ్డి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి అత్యంత ప్రియ శిష్యుడు గా ఉండటం తో ఆయన అండ దండనలతో పిన్నింటి రఘునాథరెడ్డి కి పిసిసి అధ్యక్ష పదవికి వచ్చిందన్న చర్చ మొదలు అయింది . పిన్నింటి రఘునాథరెడ్డి నిఖార్సు అయిన కాంగ్రెస్ వాదే అయిన మంత్రి గా అలాగే చెన్నూర్ ఎమ్మెల్యే గా తన నియోజకవర్గం అభ్యర్థికే డిసిసి వచ్చేల రాష్ట్ర, డిల్లి లెవల్లో చక్రం తిప్పారన్న గుసగుస లు మొదలు అయ్యాయి . ఈ నియోజకవర్గం లో డిసిసి పదవి రావడం తో పిన్నింటి రఘునాథరెడ్డి కి పిసిసి అధ్యక్ష పదవికి వచ్చినందుకు ఆయనకు సన్మానాలు చేస్తూ , సంబరాలు చేసుకుంటున్నారు . ఇక అసలు విషయానికి వస్తే 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన మొదటి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఉన్న కొక్కిరాల ప్రేమ సాగర్ రావుకే పలుకుబడి , అండదండలు మీదుగా ఉన్నాయి . సీనియర్ గా మంత్రి పదవి కూడా ఇయ్యకుండా కేవలం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు కార్పొరేషన్ పదవి అనగా సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా ఉత్తర్వులు జారీ చేసిన పదవి చేపట్టేందుకు ప్రేమ్ సాగర్ విముఖత చూపుతున్నట్లు వార్తలు కూడా ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి .ఇటీవల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీవ్ర అనారోగ్యానికి గురి కావడం , ఆస్పత్రిలోనే ఉండటం ఎమ్మెల్యే కోలుకుంతున్నటం అందరికి తెలిసిన విషయమే . అయితే ఇక్కడ అసలు చెప్పుకొ తగిన విషయం ఏమిటంటే మంచిర్యాల డిసిసి అధ్యక్ష పదవి ఎంపిక విషయం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు తెలుసునా ..? లేదా అని. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనారోగ్యం తో ఉన్న కారణంగా కోలుకుంటున్న కారణంగా ఈ విషయం కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చెప్పి ఉండకపోవచ్చున్న చర్చ కూడా జరుగుతోంది . అయితే మొన్నటి వరకు వీరి సతీమణి కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకురాలిగా , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ కోసం పాటుపడిన నాయకురాలిగా , అలాగే డిసిసి అధ్యక్షురాలిగా మంచిర్యాల జిల్లాలకు కొనసాగినందున ఆమెకు సమాచారం అధిష్టానం ఇచ్చి ఉండవచ్చని అనుకుంటున్నారు . ఈ నూతన డిసిసి విషయం, ముఖ్యంగా చెన్నూర్ నియోజకవర్గం నుంచి ఎంపిక చేసిన విషయం శ్రీమతి కొక్కిరాల సురేఖ తన భర్త ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చెవిన వేసిందా లేదా తెలియాల్సి ఉన్నది .ఏది ఏమైనా ఈ డిసిసి పదవి విషయం లో మంచిర్యాల జిల్లా నూతన డిసిసి ఎంపికలో పై "చేయి " ఎవరిది ...? అనే అంశం మాత్రం అందరిలో మొదలు అయింది . ఇక ఈ మంచిర్యాల జిల్లాలోని మరో నియోజక వర్గం ఆయన బెల్లంపల్లి లో ఎమ్మెల్యే గా ఉన్న గడ్డం వినోద్ ఉన్నారు బెల్లంపల్లి నియోజకవర్గం లో కూడా ఎంతో మంది సీనియర్ నాయకులు అక్కడ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వారు కూడా డిసిసి పదవి ని ఆశించిన వారు ఉన్నారు కూడా అలాగే చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి , బెల్లంపల్లి లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇద్దరు సోదరులు. అయినా ఎదో సామెత ప్రకారం పేకాట పేకాటే తమ్ముడు తమ్ముడే అన్నట్లుగా వీరు వారి నియోజక వర్గాల్లో రాజకీయాలు నడుపుకుంటున్నారు . ఏది ఏమినా ..ఏది ఎలా ఉన్నా మరి ఈ నూతన డిసిసి అంశం రాజకీయ పరంగా మంచిర్యాల జిల్లాలో ఎలాంటి మలుపులు తిరుగుతోందో చూడాలి మరి .అలాగే మంచిర్యాల జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదివారం తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా కొన్ని వాఖ్యలు చేశారు . అందరిని కలుపుకుని పోతానని , పార్టీ అభివృద్ధికి తన శాయ శక్తుల పట్టు పడతానని హామీ ఇస్తున్నారు .

## ఉప్పల్ రైల్వే గూడ్స్‌షెడ్‌ను పరిసీలించిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**మంచిర్యాల ,23,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న ఐఆర్టీఎస్ , కాజిపేట్ సమీపంలో ఉన్న ఉప్పల్ రైల్వే గూడ్స్‌షెడ్‌ను ఆదివారం పరిశీలించారు. భూపాలపల్లి ఏరియాలోని జి–5 గ్రేడ్ బొగ్గును ప్రస్తుతం వారానికి రెండు రేకులుగా పంపిణీ చేస్తున్న విధానాన్ని రోజుకు ఒక రేకుగా పంపే అవకాశాలపై ఈ సందర్శనలో సమీక్ష చేశారు . ఇందుకు కావలసిన రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఒప్పందం ఇప్పటికే రెండేళ్లపాటు మంజూరైంది. ఈ సందర్భంగా గూడ్స్‌షెడ్‌లో అవసరమైన మౌలిక సదుపాయాల మెరుగుదలపై చర్చించారు. లోడింగ్ ప్రాంతాన్ని మరో 200 మీటర్ల మేర విస్తరించడం, లోడింగ్ లైన్‌పై ఎలక్ట్రికల్ ఇన్–మోషన్ వే బ్రిడ్జ్‌ను మార్చడం, రేక్‌ను నేరుగా ప్లేస్ చేయడానికి లోడింగ్



లైన్‌పైనే ఓవర్ హెడ్ ఎలక్ట్రిఫికేషన్ ఏర్పాటు చేయడం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించారు. సమగ్ర పరిశీలన అనంతరం అవసరమైన చర్యలను త్వరితగతిన ప్రారంభించేందుకు సంబంధిత అధికారులకు బి. వెంకన్న తగు సూచనలు అందించారు.

# విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యం

### జిల్లా వ్యాప్తంగా అధ్యయన యాత్రకు సిద్ధం బీసీ యువజన సంఘం

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 23 ప్రజా జ్యోతి:** జిల్లా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్‌కుమార్ విమర్శించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు రావలసిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా మొత్తం రూ. 3,600 కోట్లను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. త్వరలో జిల్లావ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అధ్యయన యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి, వాటి



పరిష్కారానికి ఉద్యమిస్తామని ప్రణయ్‌కుమార్ అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో యువతలో వ్యాపిస్తున్న గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల ప్రభావంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని సిర్పూర్ (టి) మండల అధ్యక్షులు అస్లంబిన్ అబ్దుల్లా

**సిర్పూర్ (టి) నవంబర్ 23:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్క రించుకొని అట్టి సందర్భంగా సీనియర్ నాయకులు షేక్ చాంద్ నివాసంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించి సత్కరించారు. భారీ మొత్తంలో టపాసులు పెల్చారు. కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సిర్పూర్ (టి) మండల అధ్యక్షులు అస్లాం బిన్ అబ్దుల్లా ఆధ్వర్యంలో సిర్పూర్(టి) ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా అస్లాం బిన్ అబ్దుల్లా మాట్లాడుతూ.. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ కుమార్ ప్రజల కోసం తన జీవితా న్ని అంకితం చేసిన మహనీయు లని అన్నారు. సామాజిక న్యాయం విద్య ద్వారా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడని అన్నారు. పోలీస్ సర్వీస్ లో ఉంటూ వేలాది మంది పిల్లల జీవితాలను విద్య ద్వారా మార్చిన మహోన్నత సేవకుడిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలిచారని అన్నారు ఖరాజకీయాల్లోకి వచ్చాక కూడా ప్రజల సమస్యలను ధైర్యంగా వింటూ ఉంటూ పేద ప్రజలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా, మధ్యతరగతి వారికి ధైర్యంగా, ఉంటూ నిత్యం పోరాడుతున్న యోధుడని అన్నారు. యువతకి ప్రేరణ, బలహీన వర్గాలకు అండగా నిలిచే నాయకత్వం డాక్టర్ ప్రవీణ్ కుమార్ కు ఉందని అన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా డాక్టర్ ఆర్ఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజల సేవలో భారత రాష్ట్ర సమితి పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , అభిమానులు ఆసుపత్రి సిబ్బంది పాల్గున్నారు.





## కోటపల్లిలో 400 బాటిళ్ల దేశీధారు పట్టివేత

**మంచిర్యాల ,23,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా తరలిస్తున్న 400 బాటిళ్ల దేశీధారును పట్టుకున్నారు. ఈ మద్యం విలువ సుమారు 24 వేల వరకు ఉంటుందని ఎస్ ఐ రాజేందర్ తెలిపారు. ఈ కేసులో అమరాజీ గ్రామం సిరొంచ (మహారాష్ట్ర)కు చెందిన సంజీవ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేందర్ తెలిపారు .

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరికలు



**మంచిర్యాల ,23,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో దెబ్బేటి శంకర్, తగరం రాజ్ కుమార్ ల అధ్యక్షతన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ ముఖ్య అథితిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు. మాట్లడారు . పార్టీ కోసం ప్రతి కార్యకర్త , నాయకులు కష్టపడి పని చేయాలని కోరారు . ఈ కార్యకర్తల సమావేశంలో మండల ప్రజలు పార్టీలో జాయిన్ అయ్యారు . వీరికి పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .

## కౌటాలలో ఫాసిస్టు వ్యతిరేక సదస్సు గోడ ప్రతుల ఆవిష్కరణ



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 23 ప్రజా జ్యోతి:** కొమరం భీమ్ జిల్లా కౌటాల మండలంలో అఖిల భారత ఫాసిస్ట్ వ్యతిరేక సదస్సు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు గోగార్ల తిరుపతి మాట్లాడారు. దేశం ప్రస్తుతం ఫాసిస్టు పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. మోడీ పాలనపై, అలాగే %=యా% పాత్రపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు. శ్రమజీవులు, మైనారిటీలు, దళితులు, ఆదివాసీలు వివిధ రకాల దోపిడీ, అణచివేతలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బహుళ సాంస్కృతిక విలువలను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. డిసెంబర్ 6న హైదరాబాద్‌లో జరగనున్న అఖిల భారత ఫాసిస్ట్ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ ఐక్యతను తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# మంచిర్యాల జిల్లా తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల నూతన కార్యవర్గం



**మంచిర్యాల ,23,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల నూతన కార్యవర్గాన్ని మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన ఆదివారం ఎన్నుకున్నారు . ఈ మంచిర్యాల జిల్లా టిఏఈ జిల్లా అధ్యక్షునిగా ఉప్పులేటి శంకర్ ( తాండూర్) , ప్రధాన కార్యదర్శిగా ఆగిడి రామచందర్ (నెన్నెల్) ,కోశాధికారిగా రాజశేఖర్ (చెన్నూర్ ) ల ను ఎన్నుకున్నారు . వీరితోపాటు గౌరవ అధ్యక్షులుగా ఎస్. కనకరాజు , కొమురయ్య లను , ఉపాధ్యక్షులు 1,2,3 గా సాయిని శ్రీనివాస్ (లక్షెట్టిపేట్), వినోద్ కుమార్ (భీమిని), త్రి సంధ్య (జన్నారం) లను అలాగే జనరల్ సెక్రటరీ 1,2 లుగా వసుధ (తాండూరు), ఆఫ్రోజ్ (భీమిని) లను ఎన్నుకున్నారు. వీరితోపాటు ఈసీ మెంబర్లు కూడా ఎన్నుకున్నారు . ఈ సమావేశానికి గౌరవ జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ , డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రసాద్ ( చెన్నూరు), రాజా నరేందర్ (బెల్లంపల్లి) , క్రిష్ణ (మంచిర్యాల) , లు హాజరు అయ్యారు . ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా టిఏఈ గౌరవ మాజీ అధ్యక్షులు ముత్యం తిరుపతి, మాజీ ప్రధాన కార్యదర్శి చొప్పదండి తిరుపతి లు కూడా పాల్గొన్నారు .

# మంచిర్యాల జిల్లాల మండలాలకు టీఆర్పి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌ల నియామకం




**మంచిర్యాల ,23,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలోని మండలాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ లను నియమించినట్లు మంచిర్యాల జిల్లా కన్వీనర్ సీపతి సాయికుమార్ తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీసీల జెండా ఎగరవేసేందుకు సోషల్ మీడియా కన్వీనర్ల పాత్ర చాలా ముఖ్యమని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మహమ్మద్ లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా నార్త్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల శ్రీనివాస్ గౌడ్ నూతనంగా నియామకం అయిన మండల కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మండలాల వారిగా నియమితులైన సోషల్ మీడియా కన్వీనర్ ల వివరాల ప్రకారం నస్పూర్ మండలానికి కొలిపాక శ్రీకాంత్ , హాజపూర్ కు పుట్ట ఆదర్శ్, దండేపల్లి కి భూక్య సంజీవ నాయక్, జన్నారం కు చీరాల రాజశేఖర్, లక్షెట్టిపేట కు పి తిరుపతి, మందమర్రి కి ఆవుల శ్రావణ్, కోటపల్లికి జనగాం అశోక్, చెన్నూరు కు బి సమ్మయ్య , భీమారం కు ఏ సంజీవ్, జైపూర్ కు మహమ్మద్ నిజాముద్దీన్, వేమనపల్లి కి జుమ్మిడి శ్రీకాంత్, కన్నెపల్లి కి సిహెచ్ చంద్రశేఖర్, నెన్నల కు ఎల్లూరి సమ్మయ్య, బెల్లంపల్లి కి సిహెచ్ ప్రశాంత్, తాండూర్ కు మేడిశివ, భీమిని మాదాసురాజు, కాసిపేట కు వేల్పుల వెంకటేశు లను నియమించారు.

# సైబర్ నేరాలు,మాదాక ద్రవ్యా లు బాల్య వివాహాలు,రోడ్డు భద్రత,మహిళల రక్షణ పై కళాబృందం



**కాగజ్ నగర్ మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో అవగా హన సదస్సు ఎస్సై సందీప్**

**సిర్పూర్ (టి) నవంబర్ 23, ప్రజా జ్యోతి ప్రతినిధి::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గం కాగజ్ నగర్ మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలల్లో జిల్లా ఎస్పీ నితిక ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కళాబృందం సైబర్ నేరాలు మాదకద్రవ్యాల,ప్రమాదాలు,బల్య వివాహాలు,రోడ్డు భద్రత, మహిళ ల రక్షణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్ లైన్ నంబర్లు (1930,100 ,1098) వినియోగంపై విద్యార్థుల కు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన కాగజ్నగర్ రూలర్ ఎస్సై సందీప్ కళాబృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించి విశ్లేషించి క్లుప్తకరించి విద్యార్థులకు అర్థమయ్యే భాషలో అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్న లకు స్థానిక ఎస్ఐ సందీప్ సమగ్ర సమాధానాలు ఇస్తూ,యువతలో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, కళాబృంద సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 42% బీసీ రిజర్వేషన్ అమలు తర్వాతే ఎన్నికలు

## జరపాలి: బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్



**అసిఫాబాద్, నవంబర్ 23 ప్రజా జ్యోతి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన నేతృత్వంలో జీవో నెంబర్ 46 ప్రతులను బహిరంగంగా దహనం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, బీసీలతో ప్రభుత్వం మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ హామీ ఇచ్చి వెనక్కి తగ్గడం నిరాశజనకమని అన్నారు. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తున్నాయన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో బీసీలకు సరైన న్యాయం జరుగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. “ఓట్లు మావి%ొ% సీట్లు మీవంటే ఇక చెల్లదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు స్వతంత్రంగా పోటీ చేసి గెలుస్తారు” అని రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల చేసిన డిసిసి నియామకాల్లో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క బీసీ నాయకుడికి కూడా అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంచితే 42% రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగడ మారుతి పటేల్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, నాయకులు జూలూరి విలాస్, చాపిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్‌పీ అధ్యక్షుడిగా గాడిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి నగేష్

**అసిఫాబాద్, టౌన్ నవంబర్ 23 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గాడిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా జనరల్ సెక్రటరీగా ఉప్పరి నగేష్‌ను పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నియమించారు. ఈ సందర్భంగా వారు మల్లన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతలను నిజాయితీతో నిర్వర్తిస్తూ, పార్టీ జెండాను%-%ఎజెండాను గ్రామస్థాయి వరకు బలోపేతం చేసి, పార్టీ లక్ష్యమైన ‘రాజ్యాధికార సాధన’ కోసం నిరంతర ప్రయత్నం చేస్తామని నూతనంగా నియమిత నాయకులు హామీ ఇచ్చారు. ఈ నియామకంలో సహకరించిన టీఆర్‌పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్, హరి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ కొమ్ముల ప్రవీణ్‌రాజ్ సహా జిల్లా నాయకులకు, తీన్మార్ మల్లన్న అభిమానులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పైన అలుపెరగని పోరాటం చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని గాడిపెల్లి వెంకటేశ్వర్లు, ఉప్పరి నగేష్ పేర్కొన్నారు.